# కరెంట్ అఫైర్స్

## జాతీయం

1. ఆర్‌బీఐ వద్ద ఎంత మొత్తంలో మూలధన నిల్వలు ఉండాలి, ఎంత మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి లాంటి అంశాల అధ్యయనానికి ఎవరి అధ్యక్షతన ఇటీవల కమిటీ ఏర్పాటు చేశారు? (ప్రభుత్వానికి బదిలీ చేయాల్సిన మొత్తాన్ని గురించి ఆర్‌బీఐ చట్టంలో పేర్కొనలేదు. 1997లో సుబ్రమణ్యం కమిటీ సంఘటిత నిధి విలువ ఆర్‌బీఐ ఆస్తుల్లో 12 శాతానికి మించరాదని; రీవాల్యుయేషన్ నిల్వలు 5 శాతం, మొత్తంగా 17 శాతం ఉండాలని నిర్దేశించింది. 2004లో ఉషా తోరట్ కమిటీ దీన్ని 18 శాతంగా నిర్ణయించింది. కంటింజెన్సీ ఫండ్‌ను పెంచాలని 2013లో మాలెగం కమిటీ సిఫార్సు చేసింది.)

   1) దువ్వూరి సుబ్బారావు 2) వై.వేణుగోపాల్ రెడ్డి 3) ఉర్జిత్ పటేల్ 4) బిమల్ జలాన్

2. ఐఎమ్‌డీ వరల్డ్ కాంపిటీటివ్‌నెస్ జాబితా - 2019లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది? (ప్రపంచంలోనే మేటి ఆర్థిక వ్యవస్థలతో రూపొందించిన ఈ జాబితాలో సింగపూర్, హాంకాంగ్, అమెరికాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. 1989లో ఏర్పాటైన ఐఎమ్‌డీ వరల్డ్ కాంపిటీటివ్‌నెస్ ఏటా 63 దేశాల్లోని 235 అంశాలను పరిశీలించి ర్యాంకులను ప్రకటిస్తోంది. భారత్ 2016లో 41, 2017లో 45, 2018లో 44వ ర్యాంకుల్లో నిలిచింది.)

   1) 40 2) 41 3) 42 4) 43

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూర్తి పేరు?

   1) నరేంద్ర మూల్‌చంద్‌దాస్ మోదీ
   2) నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ
   3) నరేంద్ర వాసుదేవదాస్ మోదీ
   4) నరేంద్ర కిషోర్‌దాస్ మోదీ

4. కేంద్ర జలశక్తి శాఖ (కేంద్ర జలవనరుల శాఖ) మంత్రిగా ఎవరు నియమితులయ్యారు?

   1) గజేంద్రసింగ్ షెకావత్ 2) రమేష్ పోఖ్రియాల్ నిశాంక్
   3) నరేంద్ర సింగ్ తోమర్ 4) రాంవిలాస్ పాస్వాన్

5. ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకం (పీఎంఎస్ఎస్) కింద ప్రస్తుతం అమర జవాన్ల కుమారులు, కుమార్తెలకు అందజేస్తున్న రూ. 2,000, రూ. 2,250లను ఎంత మొత్తానికి పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది?

   1) రూ. 2,250; రూ. 2,500 2) రూ. 2,500; రూ. 2,750
   3) రూ. 2,500; రూ. 3,000 4) రూ. 3,000; రూ. 3,500

**సమాధానాలు:** 1-4; 2-4; 3-2; 4-1; 5-3.

## అంతర్జాతీయం

1. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఔషధం జోల్‌జెన్‌స్మా (Zolgensma)కు ఇటీవల అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. ఈ ఔషధాన్ని ఏ సంస్థ తయారుచేసింది? (స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ - ఎస్ఎమ్ఏ అనే అరుదైన వ్యాధి వల్ల చిన్నారులు కండర నియంత్రణ కోల్పోయి రెండేళ్ల వయసులోపే మృతి చెందుతారు. ఈ వ్యాధి చికిత్సకు సుమారు రూ. 14 కోట్లు ఖర్చవుతుంది. జన్యుథెరపీతో కూడిన ఈ ఔషధాన్ని స్విట్జర్లాండ్‌కు చెందిన ఈ సంస్థ రూపొందించింది.)

   1) నోవార్టిస్ 2) జాన్సన్ అండ్ జాన్సన్
   3) సనోఫీ 4) గ్లాక్సోస్మిత్ క్లైన్

**2.** 2019 కేన్స్ చలన చిత్రోత్సవంలో అత్యున్నత 'గోల్డెన్ పామ్ డ ఓర్' పురస్కారాన్ని గెలుచుకున్న దక్షిణ కొరియా చిత్రం ఏది? (దర్శకుడు బాంగ్ జూన్ హో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కేన్స్‌లో రెండో అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్‌ప్రిక్స్'ను దర్శకురాలు మటీ డోప్ రూపొందించిన అట్లాంటిక్యూ చిత్రం కైవసం చేసుకుంది. ఉత్తమ నటి అవార్డును లిటిల్ జో చిత్రంలోని నటనకుగానూ ఎమిలీ బీచమ్; ఉత్తమ నటుడి అవార్డును పెయిన్ అండ్ గ్లోరీ చిత్రంలోని నటనకుగానూ ఆంటోనియో బాండెరస్ అందుకున్నారు. 'ది ప్రిక్స్ అన్ సర్టైన్ రిగార్డ్' పురస్కారాన్ని ది ఇన్‌విజిబుల్ లైఫ్ ఆఫ్ యురిడైస్ గుస్‌మో చిత్రం గెల్చుకుంది.)

1) ది డెడ్ డోన్ట్ డై  2) పోర్ట్రైట్ ఆఫ్ ఎ లేడీ ఆన్ ఫైర్
3) పారసైట్  4) ది డిస్టెన్స్ బిట్వీన్ యూఎస్ అండ్ ద స్కై

**3.** మహిళా సాధికారత, స్త్రీ-పురుష సమానత్వంపై కృషిచేసే 'యూఎన్ - ఉమెన్' సంస్థకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన భారత సంతతి మహిళ ఎవరు?

1) లక్ష్మీపురి  2) అనితా భాటియా  3) వినీతా ఫొగట్  4) సుప్రీతి దండే

**4.** 2019, జూన్ 4 నాటికి బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్ ఘటనకు ఎన్నేళ్లు పూర్తయ్యాయి? (ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుత పంథాలో ఉద్యమిస్తున్న వేలమంది ప్రజలను చైనా ప్రభుత్వం యుద్ధట్యాంకులతో కర్కశంగా తొక్కించి, సైనికులతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపించి కడతేర్చింది.)

1) 20 ఏళ్లు  2) 30 ఏళ్లు  3) 40 ఏళ్లు  4) 50 ఏళ్లు

**5.** ఇటీవల శాన్‌ఫ్రాన్సిస్కోలో మరణించిన డాక్టర్ ప్యాట్రీసియా బాత్ (76) ఏ వైద్య చికిత్సలో ఖ్యాతి గాంచారు? (వైద్య పేటెంట్ పొందిన తొలి ఆఫ్రికన్ అమెరికన్ మహిళా వైద్యురాలిగా ఈమె గుర్తింపు పొందారు.)

1) కళ్లు  2) క్యాన్సర్  3) మూత్రపిండాలు  4) హెచ్ఐవీ

**సమాధానాలు:** 1-1; 2-3; 3-2; 4-2; 5-1.

## రాష్ట్రీయం

**1.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) తెలంగాణలో ఆసరా పథకం కింద వివిధ వర్గాలకు నెలవారీగా ఇస్తున్న పింఛన్ సొమ్మును ప్రభుత్వం ఇటీవల పెంచింది. ఇది జూన్ నుంచి అమలవుతుంది. అంటే జులై నుంచి అందుకునే పింఛన్లలో పెరుగుదల ఉంటుంది.

బి) వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు; నేత, గీత, బీడీ కార్మికులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులకు వెయ్యి రూపాయలకు బదులు రూ. 2,016 లభిస్తోంది.

సి) దివ్యాంగులకు రూ. 1500 బదులు రూ. 3,016 పింఛన్ లభిస్తోంది.

డి) వృద్ధాప్య పింఛను అందుకునేందుకు ప్రస్తుత వయోపరిమితి (65 ఏళ్లను)ని 57 ఏళ్లకు కుదించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు.

1) ఎ, బి మాత్రమే  2) ఎ, బి, సి మాత్రమే  3) ఎ, బి, డి మాత్రమే  4) అన్నీ

**2.** తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ తన పదవీ కాలంలో ఎంతమంది ముఖ్యమంత్రులతో ప్రమాణస్వీకారం చేయించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు? (ఈయన ఉమ్మడి ఏపీ గవర్నర్‌గా 2009 డిసెంబరులో బాధ్యతలు చేపట్టారు.)

1) 5  2) 6  3) 7  4) 8

**3.** 2019 - 20 సంవత్సరానికిగాను వార్షిక రుణ ప్రణాళికను తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఎంత మొత్తంతో విడుదల చేసింది?

1) రూ. 1,16,238.41 కోట్లు  2) రూ. 1,26,238.41 కోట్లు
3) రూ. 1,36,238.41 కోట్లు  4) రూ. 1,46,238,41 కోట్లు

**4.** ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ (ఏపీఓఏ) ఛైర్మన్‌గా ఎవరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?

1) పి.వి. మిథున్ రెడ్డి 2) మాగుంట శ్రీనివాసులు రెడ్డి

3) వి. విజయసాయి రెడ్డి 4) గోరంట్ల మాధవ్

**5.** ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ (ఏజీ)గా ఎవరు నియమితులయ్యారు?

1) దమ్మాలపాటి శ్రీనివాస్ 2) సుబ్రమణ్యం శ్రీరామ్

3) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి 4) చివుకుల వెంకటరాములు

**6.** ఆంధ్రప్రదేశ్‌లో తనిఖీలు, దర్యాప్తు చేసే అధికారాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి కల్పించే 'సాధారణ సమ్మతి' (జనరల్ కన్సెంట్)ని పునరుద్ధరిస్తూ ఏపీ ప్రభుత్వం ఏ రోజున నోటిఫికేషన్ జారీ చేసింది? (రాష్ట్రంలో సీబీఐ ప్రవేశానికి అనుమతి నిరాకరిస్తూ 2018, నవంబరు 8న అప్పటి తెదేపా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను తాజాగా ప్రభుత్వం రద్దు చేసింది.)

1) 2019, జూన్ 4 2) 2019, జూన్ 5 3) 2019, జూన్ 6 4) 2019, జూన్ 7

**7.** నమూనా నమోదు విధానం (ఎన్ఆర్ఎస్) సర్వే ప్రకారం 2017 నాటికి తెలంగాణలో శిశు మరణాల రేటు (ప్రతి వెయ్యి జననాలకు) ఎంతగా ఉంది?

1) 27 2) 28 3) 29 4) 30

**సమాధానాలు:** 1-4; 2-1; 3-4; 4-3; 5-2; 6-3; 7-3.

## ఇతరాలు

**1.** బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)ల నియంత్రణ, పర్యవేక్షణకు ఆర్‌బీఐలో ప్రత్యేకంగా ఒక క్యాడర్ ఏర్పాటు చేయాలని రిజర్వు బ్యాంకు సెంట్రల్ బోర్డు ఎన్నో సమావేశంలో నిర్ణయించింది?

1) 276 2) 376 3) 476 4) 576

**2.** ఏ గ్రహం అంతర్గత అయస్కాంత క్షేత్రం కాలక్రమంలో మార్పులకు లోనవుతోందని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) వ్యోమనౌక 'జునో' గుర్తించింది?

1) గురుడు 2) శుక్రుడు 3) శని 4) అంగారకుడు

**3.** ప్రపంచంలో జీడీపీ వృద్ధిరేటు శరవేగంగా పెరుగుతున్న నగరాలతో ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన గ్లోబల్ సిటీస్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన భారత నగరం ఏది? (2019 - 2035కు సంబంధించి ఈ జాబితాను రూపొందించారు. దీనిలో టాప్ - 10లో అన్నీ భారతీయ నగరాలే ఉన్నాయి. ఆగ్రా, బెంగళూరు, హైదరాబాద్‌లు వరుసగా 2, 3, 4 స్థానాల్లో; విజయవాడ 10వ స్థానంలో నిలిచాయి.)

1) నాగపూర్ 2) సూరత్ 3) రాజ్‌కోట్ 4) చెన్నై

**4.** వాతావరణ మార్పులపై చర్యలు చేపట్టాలంటూ ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు, యువత ప్రముఖ నగరాల్లో ఏ పేరుతో ప్రతివారం నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు? (స్వీడన్‌కు చెందిన 16 ఏళ్ల బాలిక గ్రెటా థన్‌బెర్గ్ ఈ నిరసనలకు ఆద్యురాలు. స్కూల్ స్ట్రైక్ ఫర్ క్లైమేట్, యూత్ ఫర్ క్లైమేట్, యూత్ స్ట్రైక్ ఫర్ క్లైమేట్ లాంటి పేర్లతో కూడా ఈ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.)

1) ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ 2) సాటర్‌డేస్ ఫర్ ఫ్యూచర్

3) సండేస్ ఫర్ ఫ్యూచర్ 4) మండేస్ ఫర్ ఫ్యూచర్

**5.** షాంఘై అంతర్జాతీయ చలన చిత్రోత్సవం - 2019 జ్యూరీ సభ్యుడిగా ఎంపికైన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఎవరు?

1) నితీష్ తివారీ 2) ఆదిత్య చోప్రా 3) సంజయ్‌లీలా భన్సాలీ 4) రాజ్‌కుమార్ హిరాణీ

**సమాధానాలు:** 1-4; 2-1; 3-2; 4-1; 5-4.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**